నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 17 జనవరి 2025 | www.navatelangana.com

రోడ్డు కోసం మేము సైతం అంటున్న మహిళలు

కంకర పోసి వదిలేశారు.. వెంటనే బీటీ రోడ్డు వేయాలి

ఆరవ రోజు కొనసాగుతున్న దీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట : మేము సైతం రోడ్డు కోసం ఒకరోజు దీక్షలో కూర్చుంటామంటూ నస్కల్ గ్రామానికి చెందిన మహిళలు రిలే నిరాహార దీక్షలో కూర్చోవడం జరిగింది. గత సంవత్సరం క్రితం నూతన రోడ్డును ప్రారంభిస్తామని చెప్పి కంకర పోసి వదిలేశారని ఆరోపిస్తూ నస్కల్ గ్రామ మహిళలు రోడ్డు కోసం నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజాంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ పిల్లలకు కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లాలంటే ఈ రోడ్డు నరకాన్ని చూపిస్తుందన్నారు. గత సంవత్సర కాలం నుంచి పాత రోడ్డును తీసేసి కంకర పోసి వదిలివేయడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి తమ రోడ్డుకు మోక్షాన్ని కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు హేమలత, పాగాల లక్ష్మి, అపర్ణ, రుద్రారం కిష్టమ్మ, మెరుపుల లక్ష్మి, రేణుక, మెడికల్ ఎల్లం యాదవ్, నర్సింలు, మెట్టు లింగం, రహీం, టేక్మాల్ రాజు, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



దాడి కేసులో ఏడుగురి అరెస్ట్, రిమాండ్

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీలోని కేశవ నగర్ కాలనీలో పతంగిల దుకాణం వద్ద తూప్రాన్ పట్టణానికి చెందిన ఓ వర్గానికి చెందిన కొంతమంది యువకులు తల్వార్‌లు, కర్రలతో దాడి చేసిన కేసులో ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జి.శివానందం తెలిపారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గాలిపటాల దుకాణ యాజమాని తుమ్మల గణేష్ ఫిర్యాదు మేరకు హత్య ప్రయత్నం భారతీయ ఆయుధ చట్టాల ప్రకారం ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ తరలించినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఒక తల్వార్‌ను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసి నిందితులైన జగదీష్ సింగ్, అమర్జిత్ సింగ్, తుఫాన్ సింగ్, గోవింద్ సింగ్, బలరాం సింగ్, బల్జిత్ సింగ్, తుఫాన్ సింగ్ తదితరులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం తెలిపారు.

జోగిపేటలో మాజీ మంత్రి మెమోరియల్ క్రికెట్ పోటీలు



18 నుంచి 26 వరకు పోటీలు

మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్.చిట్టిబాబు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలో ఈనెల 18వ తేది నుంచి 26 వరకు తొమ్మిది రోజుల పాటు మాజీ మంత్రి దివంగత సి.రాజనర్సింహ మెమోరియల్ క్రికెట్ పోటీలను ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల .చిట్టిబాబు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు రూ.1000 ఎంట్రీఫీజును చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ టౌర్నమెంట్‌లో జోగిపేట, అందోలు, డాకూరు, మాసానిపల్లి, పోసానిపేట, అన్నాసాగర్ గ్రామాలకు చెందిన క్రీడాకారులు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, మ్యాన్ ఆఫ్ ద టోర్నీకి నగదు రూ.2 వేలు, బెస్ట్‌బ్యాట్స్‌మెన్, బౌలర్‌లకు కూడా రూ.1000 చొప్పున నగదు బహుమతులను అందజేయబడుతుందని ఆయన తెలిపారు. ప్రతి మ్యాచ్ కు 8 ఓవర్లు మాత్రమేనని, టెన్నిస్‌బాల్‌తో మ్యాచ్ నిర్వహించబడుతుందని ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందించబడుతుందన్నారు. పోటీలో పాల్గొన దలచినవారు హర్షద్ (7731953130), అఖిల్ (8919465844), హరినాథ్ (8466929791)లను సంప్రదించాలని కోరారు. డ్రాలు 17వ తేదిన తీయబడతాయన్నారు.

ప్రభుత్వ పథకాల సర్వే ప్రారంభం.

నవతెలంగాణ-న్యాల్‌కల్ : రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలుకు రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, సర్వే ప్రక్రియ గురువారం గ్రామాల్లో 8 టీంలు సర్వే ప్రారంభమైనట్లు తహశీల్దార్ భూపాల్ తెలిపారు శుక్రవారం నుంచి 20 తేదీ వరకు సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. కులగణన ఆధారంగా కొత్త రేషన్ కార్డులు లేనివారికి అర్హులను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టినట్టు పేర్కొన్నారు. గురువారం గంగ్వార్, గుంజేటి, బసంత పూర్, అమీరాబాద్, చీకుర్తి, చినిగి పల్లి తదితర గ్రామాల్లో రైతు భరోసా సర్వే వ్యవసాయ, రెవెన్యూ అధికారులు చేపట్టారు. సాగుకు పనికిరాని భూముల గుర్తించేందుకు సర్వే చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అబినాష్ వర్మ తెలిపారు

వెలిమెలలో గిరిజనులకే పట్టాలు ఇవ్వాలి

- ఇతరులకు ఇచ్చిన పట్టాలను వెంటనే రద్దు చేయాలి
- పోలీసు బందోబస్తు మధ్య గోడ నిర్మాణమా?
- ఈ భూములపై పూర్తి సమగ్ర విచారణ జరపాలి
- తండాను సందర్శించిన సీపీఐ(ఎం) నాయకులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య

నవతెలంగాణ-రామచంద్రాపురం

వెలిమెల తండాకు సంబంధించిన భూములను పొజిషన్‌లో ఉన్న గిరిజనులకే పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య అన్నారు. ఇతరులకు ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేయాలని, భూములపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాజయ్య డిమాండ్ చేశారు. వెలిమెల తండా భూములను సీపీఐ(ఎం) నాయకులు ఇటీవల సందర్శించి అక్కడ గిజనులకు జరుగుతున్న అన్యాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లల మధ్యల సరిహద్దు మధ్యలో ఉన్న భూమిని ఏకపక్షంగా అనర్హులకు పట్టాలను ఇచ్చారని, వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుంచి గిరిజనులు సాగులో ఉన్నప్పటికీ గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా వేరే వారికి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ భూములపై సమగ్ర దర్యాప్తు జరపాలని, ప్రైవేట్ కంపెనీ చుట్టూ బౌండరీ కూడా పెట్టేటప్పుడు అనేకమంది పోలీసులను పెట్టి గోడపెట్టడం అన్యాయమన్నారు. గిరిజన ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఒకరోజు పోలీస్ స్టేషన్‌కు గిరిజనులను తీసుకుపోవడం దుర్మార్గమన్నారు. అక్కడ మిగులు భూములు ఉన్న విషయం వాస్తవం, ఆ మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలన్నారు. పేదలకు ఇవ్వకుండా ప్రైవేట్ కంపెనీలకు, రియల్ ఎస్టేట్ వ్యాపాలకు ఎలా ఇస్తారన్నారు. ఈ భూమి విషయంలో గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు సీపీఐ(ఎం) అండగా నిలబడుతుందని, వాళ్ళ తరపున ఉద్యమిస్తుందన్నారు. ఈ భూముల సంబంధించింది అనేక కేసులు ఉన్నాయని, వాటి అన్నిటిని పరిగణలో తీసుకోకుండా ఏకపక్షంగా అధికారులు వ్యవహరించారని విమర్శించారు. గిరిజన తండాను సందర్శించి గిరిజనులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలి

- 25వ తేదీన భారీ బహిరంగ సభ
- మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ
- సీపీఐ(ఎం) ఏరియా సదాశివపేట కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య

నవతెలంగాణ-సదాశివపేట

ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కోరారు. సీపీఐ(ఎం) మహాసభల సందర్భంగా గోడపత్రికను గురువారం పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంగారెడ్డిలో 25వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ప్రజా పోరాటాల సారథి కార్మిక వర్గ పార్టీ సిపిఎం దేశంలో నీతి నిజాయితీ గల పార్టీ అని అన్నారు. పార్టీ ఇప్పటికే సంగారెడ్డి జిల్లాలో కార్మిక, కర్షక రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పాలకవర్గాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సింగూరు జలాలు జిల్లా ప్రజలకు సాగుకు త్రాగుకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు అని అన్నారు. సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉందన్నారు కరోనా సమయంలో ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడంలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ నెల 25 తేదీన జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, భూషణం, యోసబ్ నాయకులు నాగరాజు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డిలో జనవరి 25న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య కోరారు. బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ జనవరి 25న సీపీఐ(ఎం) నాల్గవ మహాసభలు సంగారెడ్డి పట్టణ కేంద్రంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందకరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలు హాజరు కానున్నారని తెలిపారు. రైతులు, కూలీలు అసంఘటిత కార్మికులు వ్యవసాయ కూలీలు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రశాంత్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.





అందరి మన్ననలు పొందిన నవతెలంగాణ

నవతెలంగాణ-రామచంద్రాపురం

పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వార్తలను ప్రచురించే పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం రామచంద్రాపురం పట్టణంలోని మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి నివాసంలో నవతెలంగాణ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీలను కార్పొరేటర్, మాజీ సర్పంచ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఏమాత్రం భయపడకుండా ఉన్నది ఉన్నట్టు వార్తలను ప్రచురించడంలో నవతెలంగాణ దినపత్రిక మొదటి వరుసలో ఉంటుందన్నారు. ఎల్లప్పుడు ప్రజల బాగోగులను ఆశించే నవతెలంగాణ అభివృద్ధి పథంలో నడవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ వాసుదేవ్ నాయకులు అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు ఆత్మీయ భరోసాను అమలు చేయాలి

ఆర్డీఓ కార్యాలయం డీబీఎఫ్ ధర్నా

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఉపాధి హమి చట్టం పనులు కల్పించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అర్డిఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు భూ సేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం అర్ అండ్ అర్ ప్యాకెజి అందని కుటుంబాలకు అందివ్వాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం నిర్వాసిత కాలనీలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామికి డీబీఎఫ్ అధ్వర్యంలో 91 మంది కూలీల సంతకాలతో పని కోసం దరఖాస్తులు సమర్పించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింది నిర్వాసితులకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని, అర్ అండ్ ప్యాకేజి అమలు చేయాలని నినాదాలు చేశారు. గ్రామీణ ఉపాధి హమి పథకం కింద ఏర్రవళ్ళి, సింగారం, వేములఘట్, ఏటిగడ్డ కిష్టాపూర్,కిష్టాపూర్ తండా, పల్లె పహడ్, నగరం, నగరం తండా, రాంపూర్, లక్ష్మాపూర్, బాపన్ బంజేరు పల్లి గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులైన కూలీలకు జాబ్ కార్డులు ఉన్నప్పటికి గత ఐదు సంవత్సరాలు పనులు చూపించకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉపాధి హమీ కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే త్వరలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వాసితులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



ప్రజలు తమ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్లు 08455-272233

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ పథకాలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డుల మంజూరులో సమస్యల ఫిర్యాదు కోసం సంగారెడ్డి కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుంచి చేపట్టనున్న నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు సంబంధించిన సర్వే పిర్యాదులు, అభ్యంతరాలకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులభంగా సేవలు అందించడానికి ఈ నెంబర్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. పిర్యాదుదారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ద్వారా ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు.

తాత కోసం మొక్క నాటిన మనవడు

నవతెలంగాణ-మర్కుక్



విదేశాల్లో చదువుతున్న కేసీఆర్ మనవడు హిమాన్షు హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఎర్రవల్లిలోని తన తాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి సంక్రాంతి పండగ సందర్భంగా వెళ్ళాడు. కేసీఆర్ ఈ మధ్య తన వ్యవసాయ క్షేత్రంలో నాటిన వెదురు మొక్కలను పరిశీలిస్తుండగా హిమాన్షు కూడా ఒక వెదురు మొక్క నాటాడు. మనవడు స్వతహాగా పలుగు పారబట్టి గుంత తీసి స్వయంగా తానే మొక్క నాటడం చూసి కేసీఆర్ హిమాన్షును అభినందించారని సమాచారం. ఈ వీడియోను కేసీఆర్ మనవడు హిమాన్షు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేస్తూ ఉత్తమమైన వాటి నుంచి నేర్చుకోవడం వాతావరణ మార్పుల ప్రభావాలు తగ్గించడానికి అటవీ పెంపకం చాలా అవసరమని, సహజ వనరులు రక్షించుకోవడం సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అంటూ రాసుకోచ్చాడు. తన తాత కళ్లల్లో ఆనందం చూడడానికి హిమాన్షు ఈ పని చేశాడని అందరూ అభిప్రాయపడుతున్నారు.

తాడ్ మన్నూర్ మాజీ సర్పంచ్ ఇంట్లో చోరీ

సుమారు రూ.3 లక్షల సొత్తు అపహరణ

సంఘటనపై క్లూస్ టీం విచారణ

నవతెలంగాణ- జోగిపేట

అందోల్ మండల పరిధిలోని తాడ్ మన్నూర్ మాజీ సర్పంచ్ బోయిని లక్ష్మీ నరసింహులు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి రూ.లక్ష నగదు, 2 తులాల బంగారం, అర కిలో వెండి వస్తువులను ఎత్తికెళ్లిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తాడ్మన్నూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహులు గత కొన్ని సంవత్సరాలుగా అక్సాన్‌పల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 3న ఇంటికి తాళం వేసి మియాపూర్‌లో తన రెండవ ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం వీరి ఇంటి ప్రక్కన నివాసం ఉండే దశరథ్ అనే వ్యక్తి ఇంటి గేటు, తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించి వారికి ఫోన్‌చేసి సమాచారం అందించారు. వెంటనే నర్సింలు అక్కడికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించి జోగిపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఏఎస్ఐ గౌస్ తన సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేసి సీసీ రికార్డుకు సంబంధించిన డివిఆర్ కిట్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. క్లూస్‌టీం అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఇంట్లోని బీరువాలు. ఇంటి తాళాలు, బ్రీఫ్‌కేసు పెట్టెపై ఉన్న వేలి ముద్రలను సేకరించారు. రూ.లక్ష నగదుతో పాటు రెండు తులాల బంగారం అరకిలో వెండి వస్తువులు ఎత్తుకెళ్లినట్లుగా జోగిపేట పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నర్సింలు తెలిపారు. వీరితోపాటు మరో ఐదుగురు ఇళ్లలో తాళాలు పగల కొట్టి చోరీకి ప్రయత్నం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి ఇంటి తాళం పగులగొట్టి రెండు ఎరువుల బ్యాగులు ఎత్తుకెళ్లి ఇంటికి కొంత దూరంలో పడవేసినట్టు గ్రామస్తులు తెలిపారు.



బీదర్ జిల్లా కేంద్రంలో సినిమా తరహాలో చోరీ

ఒకరు మృతి..., 93 లక్షలు ఎత్తుకెళ్లిన దొంగలు. అప్రమత్తమైన కర్ణాటక, జిల్లా పోలీసులు

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణా రాష్ట్ర సరిహద్దులోని కర్నాటక రాష్ట్రంలోని బీదర్ పట్టణంలో కాల్పులు జరిపి, ఏటిఎంలో పెట్టడానికి తీసుకొచ్చిన డబ్బును ఎత్తుకెళ్లిన సంఘటన జహీరాబాద్ పట్టణంలో కలకలం సృష్టించింది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉందని కర్ణాటక జిల్లా పోలీసులు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని సినిమా తరహాలో భారీ దోపిడీ జరిగింది. బీదర్ పట్టణంలోని శివాజీ సర్కిల్ సమీపంలోని నగరం నడిబొడ్డున ఉన్న ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద ఎటీఎంలో పెట్టడానికి వాహనంలో డబ్బులు తీసికొచ్చిన సిబ్బందిపై మోటారు బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు, కారం పొడి చల్లి, వారిపై ఆరు రౌండ్ల కాల్పులు జరిపారు. సీఎంసీ సిబ్బందిలో గిరి వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా, శివ కాశీనాథ్ అనే మరో ఉద్యోగికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ సంఘటనలో రూ.93 లక్షలు చోరీకి పాల్పడిన దుండగులు పరారయ్యారు. సంఘటన విషయమై బీదర్ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అప్రమత్తమైన పోలీసులు దుండగుల కోసం గాలింపులు చేపట్టారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని జిల్లా ఎస్పీ ప్రదీప్ కుంతి తెలిపారు.





తెలంగాణ సరిహద్దుపై పోలీసుల హల్చల్

తెలంగాణ సరిహద్దు ప్రాంతం వరకు కర్ణాటక పోలీసులు ప్రత్యేక బృందాలను దించి వాహనాల తనిఖీ చేపడుతున్నారు. జిల్లా పోలీసులు సైతం అప్రమత్తమై దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

బ్యాంకు అధికారులపై కూడా అనుమానమే..!

వాహనంలో ఎంతమంది ఉన్నారు ఎంత డబ్బు ఉంది అన్న విషయం దుండగులకు ఎలా తెలుసు అన్న అంశంపై బ్యాంకు సిబ్బందిపై కూడా పోలీసులు అనుమాన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసుల పూర్తిస్థాయి వివరాలు వెల్లడించేంతవరకు వేచి చూడాల్సిందే మరి.

నవతెలంగాణ క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హైదరాబాదులోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తెలంగాణాలో రాష్ట్ర ప్రజల సమస్యలపై నిరంతరం అన్వేషిస్తూ,ప్రజల ముందుకు వార్తలను తీసుకొచ్చే పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు,ప్రభుత్వాలకు వారధిగా అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వార్తలను అందించడమే సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా పని చేసే పత్రిక నవతెలంగాణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, సీనియర్ నాయకులు నరేంద్ర చారి, ఐలయ్య, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, మనోహరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, గజ్వేల్ మున్సిపల్ ప్రెసిడెంట్ మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, దుబ్బాక నియోజకవర్గం కన్వీనర్ గోవింద్, మాసాయిపేట మండల అధ్యక్షులు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' ప్రజల పత్రిక



నవతెలంగాణ-కంగ్టి

నవతెలంగాణ పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందని స్థానిక ఎస్‌ఐ విజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా పనిచేస్తుందని, ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవతెలంగాణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొంట విశ్వనాథ్, సామజిక సేవ కార్యకర్త, సంతోష్ గాజులపాడ్, కేవీపీఎస్ మండల అధ్యక్షులు రాహుల్, విజయ్ సెట్కార్,మాజీ ఎంపీటీ సి, చంద్రకాంత్ నవతెలంగాణ విలేకరి సంగ్రామ్, తదితరులు పాల్గొన్నారు

పకడ్బందీగా రైతు భరోసా సర్వే చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు సర్వే ప్రక్రియను గురువారం ప్రారంభించారు. గణేష్ పూర్ గ్రామంలో ప్రారంభమైన రైతు భరోసా పక్రియ సర్వేను జహీరాబాద్ ఆర్డీఓ రామ్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ భూములు సాగుకు పనికిరాని భూములను గుర్తించారు. రైతు భరోసా పథకం అమలుకు పరిశీలించాలని వ్యవసాయ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరిశీలించిన వారిలో తహశీల్దార్ భూపాల్, డిప్యూటీ తహశీల్దార్ రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓ మాధవి తదితరులు ఉన్నారు.

20న సగర ఉప్పర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 20 వ తేదీన సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సగర ఉప్పర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళీ కృష్ణ సగర, మధుసూదన్ రెడ్డి, ఉప అధ్యక్షులు రవి సగర మల్లేశం సగర, గోనే ప్రవీణ్ సగర, శ్రీనివాస్ సగర, పాండు సగర, సాయి కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత సైనిక దినోత్స వం సందర్భంగా కార్గిల్, సియాచిన్ యుద్ధంలో సేవలం దించిన మాజీ సైనికులను వాసవి క్లబ్ సంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద శ్రీధర్, పుల్లారి ప్రకాష్, గవర్నర్ ప్రదీప్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విద్యాసాగర్, క్లబ్ అధ్యక్షులు కరుణాకర్, యూత్ అధ్యక్షులు రాజు సభ్యులు పాల్గొన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష



నవతెలంగాణ-గుమ్మడిదల

గత వారం గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిదిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మందు బాబులు దొరికారు. గురువారం వారిలో ఒకరిని జిల్లా కోర్టులో హాజరు పర్చగా, న్యాయమూర్తి అతనికి 02 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మహేశ్వర్ రెడ్డి తెలిపారు మందుబాబులు తస్మాత్ జాగ్రత్త మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

వడ్ల సత్తయ్య చారి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలం పంచాగామ గ్రామనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత వడ్ల సత్తయ్య చారి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మృతుని కుమారుడు బ్రహ్మయ్య చారిని, కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యం కల్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పండరి రెడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

పథకాల అమలుకై సమీక్ష

నవతెలంగాణ-కోహిర్

సంక్షేమ పథకాల షెడ్యూల్‌ను కార్యాచరణను నిర్ణయించడానికి గురువారం మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎన్ భారతి, తహసీల్దార్ బాల శంకర్‌లు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నాలుగు పథకాలు, రైతు భరోసా, రైతు ఆత్మ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ , ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం గురించి చర్చించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రచారం నిర్వహించి, ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించాలలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి





(ఫైల్)

నవతెలంగాణ-హత్నూర

చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధుర గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాధుర గ్రామానికి చెందిన లింగన్నగారి నాగరాజు (37) స్థానిక ఊర చెరువులో చేపలు పడుతున్న క్రమంలో చేపల వల చుట్టుకుని నీట మునిగి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సుభాష్ తెలిపారు.

అనుమానాస్పదంగా బాలిక మృతి



నవతెలంగాణ-రాయికోడ్

అనుమానాస్పదంగా బాలిక బావిలో పడి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సంగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్‌ఐ నారాయణ, మృతురాలి నాయనమ్మ మధుగడ్డ సామమ్మల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జనవరి 9వ తేదిన ఇంటి నుంచి వెళ్లిన వైష్ణవి (11) గురువారం కేశిరెడ్డి వ్యవసాయ పొలము వద్ద ఉన్న బావిలో శవమై తేలడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మనుమరాలి మరణంపై పలు అనుమానాలు ఉన్నాయని మృతురాలి నాయనమ్మ మధు గడ్డ సామమ్మ ఇచ్చిన ఫిర్యాదెఉ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నారాయణ తెలిపారు.

రెండో వార్షిక ఆశీర్వాద పండుగల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామ శివారులో గల కట్టెల మిషన్ దగ్గర ఉన్న గ్రౌండ్‌లో బుధవారం రాత్రి బెతిస్తా పారిశుద్ధాత్మ ప్రార్ధన మినిస్ట్రీస్ నారాయణఖేడ్ వారు నిర్వహించు రెండవ వార్షిక ఆశీర్వాద పండుగలు కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లుల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామెల్ పరంజ్యోతి పాస్టర్, ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ గారు, మల్లేష్ యాదవ్, సంఘం సభ్యులు, దీలిప్ రెడ్డి కొంగారి,బాబురావు,సైమన్, తదితరులు పాల్గొన్నారు..

పకడ్బందీగా సర్వే చేయాలి

- కలెక్టర్ వల్లూరి క్రాంతి



నవతెలంగాణ-సదాశివపేట

ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ఖచ్చితమైన ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల, సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పథకాలు అమలు అమలు కోసం గురువారం నుంచి 20వ తేది వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తారని, గ్రామ సభలు ఈ నెల 21 నుంచి 24 వరకు, డేటా ఎంట్రీ ఈ నెల 21 నుంచి 25 వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని తెలిపారు. భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజుల పాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తహశీల్దార్ సరస్వతి , ఎంపీడీఓ లక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

వెల్టూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

- విజేతలకు కప్పు బహుకరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండలంలోని వెల్టూర్ గ్రామంలో స్వర్గీయ శ్రీ పబ్బతి నరసింహ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పబ్బతి రత్నాకర్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మెన్ వారి కుటుంబ సభ్యుల తరుపున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కమండోస్ లెవెన్ విజేతగా నిలవగా, రన్నర్‌గా రైజింగ్ టైటాన్స్ నిలిచింది. ఈ టోర్నీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై ఇరు జట్ల కెప్టెన్లు రాకేష్ , జ్ఞానేశ్వర్, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పబ్బతి రత్నాకర్ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మెన్, తొంట యాదమ్మ క్రిష్ణ తాజా మాజీ ఎంపీపీ, పెద్దగోల్ల ఆంజ నేయులు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గడిల సుధీర్ రెడ్డి, సుదర్శన్ మాజీ సర్పంచ్ , మాణిక్ రెడ్డి ముబారాక్ పూర్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ చోటు , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొల్ల నవీన్, పంచాయతీ కార్యదర్శి అనిల్, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, సతీష్ గౌడ్, శ్రీకాంత్ ప్రవీణ్, మల్లేశం, ఫయ్యాజ్ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పరిశీలన



నవతెలంగాణ-వట్పల్లి

మండలంలోని మర్వేల్లి సాయి పేట ఖాదిరాబాద్ గ్రామాలలో ఎంపీడీవో శశి ప్రభ గురువారం పరిశీలించారు. గత నెలలో గ్రామ కార్యదర్శులు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించే దుకు ఇంటి యజమానితోపాటు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల ఫోటోలను సేకరించి డాటా ఎంట్రీ చేపట్టారు అంతేకాకుండా కార్యదర్శులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను, మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు అదేవిధంగా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులు అనివర్య కారణాలవల్ల డాటా ఎంట్రీ నమోదు కాలేకపోయినా లబ్ధిదారుల దరఖాస్తులు కూడా గ్రామపంచాయతీ సెక్రెటరీ తెల్ల కాగితంపై ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రషదును జత చేసి అందజేసినట్లయితే వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ నెల 21, 22వ తేదీలలో గ్రామ సభలు జరుగుతున్న నేపథ్యంలో అర్హులైన వారందరూ గ్రామ సభలకు విచ్చేసి గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల జాబితాను అక్కడనే ప్రకటించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు గ్రామసభలలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆమె తెలిపారు ఆమె వెంట సూపరిండెంట్ హుస్సేన్ గ్రామస్తులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన జుమ్మ లచవ్వ, కసగల్ల సాయవ్వ కుమారుడు ప్రేమ్ ఇటీవల మరణించారు. వీరితో పాటు ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, తాజా మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ అలీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్ సార్, కరణం రాజు పటేల్, ప్రశాంత్ సాగర్, భూమయ్య, భీమయ్య, వడ్ల వేంకట్, బొమ్మల రాంలు, మెదరి రాజు, పందిరి భద్రయ్య,గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎన్. యాకోబ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పరందాం, నాయకులు లక్ష్మయ్య అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపసర్పంచ్ తనయుడు శివరాంపల్లి రాజు, పెంటయ్య ,దేవయ్య, పెద్ద సాయిలు, అన్నారావు పంతులు, నాందేవ్ ,ప్రదీప్, సీనూరి సాయిలు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కొండాపూర్

గ్రామాలలో అభివృద్ధి పనులకు, వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కోనాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కుమురయ్య కురుమ అన్నారు. తమ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 5 లక్షల ప్రభుత్వ నిధులతో 100 మీటర్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఎస్ఐలను అభినందించిన ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాకు చెందిన 24-మంది ఏఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి కలిస్తూ మల్టీ జోన్-ఐజి వి.సత్యనారాయణ ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. గత 30 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, సుధీర్ఘ సర్వీస్‌లో ఎలాంటి రిమార్క్ లేకుండా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన అధికారులందరిని జిల్లా ఎస్పీ అభినందించి, ఎస్ఐ ర్యాంక్ చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, రోజు వ్యాయామం చేయాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా సమర్థవంతంగా నిర్వహించగలమని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండగలమన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ అన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా 'నవతెలంగాణ'

- నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ, తహసీల్దార్





నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నవతెలంగాణ పత్రిక పని చేస్తుందని తహశీల్దార్ భూపాల్, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతులు పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో, హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో నవతెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం మార్పు కోసం పాటుపడేందుకు నవతెలంగాణ పత్రిక కృషి చేయాలని సూచించారు. నిత్యం వార్తలను ప్రభుత్వానికి చేరవేసే దిశగా నవతెలంగాణ పత్రిక పని చేస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ కృషి చేస్తుందన్నారు. సీఐ, ఎస్ఐ, తహశీల్దార్‌లకు నవ తెలంగాణ రిపోర్టర్ సిద్దు శాలువాతో సత్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ పట్ల నవతెలంగాణ పత్రికను అభినందించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజిరెడ్డి, ఎస్సై చల్ల రాజశేఖర్, నవతెలంగాణ దినపత్రిక జహీరాబాద్ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్, స్థానిక యువకులు నాయకులు గంగ్వార్ బలరాంరెడ్డి, మల్లేష్, మామిడిగి ఫీల్డ్ అసిస్టెంట్ జగన్నాథ్ రెడ్డి, నరేష్, సందీప్, వెంకట్ రెడ్డి, ప్రణీత్, రెవెన్యూ సిబ్బంది బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే పత్రిక 'నవతెలంగాణ'



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

ప్రతి అక్షరం.. ప్రజల కోసం పనిచేసే పత్రిక నవతెలంగాణ పత్రిక అని నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై శ్రీశైలంలు అన్నారు. గురువారం రక్షక బట నిలయం వద్ద నవతెలంగాణ నూతన క్యాలెండర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవ తెలంగాణ ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని, ప్రజల పక్షమన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో నవతెలంగాణ నారాయణఖేడ్ నవతెలంగాణ విలేకరులు అరుణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాన్సిరాం, సీఐటీయూ బాధ్యులు రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ పాటిల్, హనుమకొండ కృష్ణ, రాములు, వ్యవసాయ కార్మిక సంఘం బాధ్యులు అర్జున్, మాజీ సర్పంచులు, సల్మాన్, ప్రసాద్, బీఎస్పీ నాయకులు పండరి, దళిత సంఘం నాయకులు అశోక్ పాల్గొన్నారు..

ప్రభుత్వ పథకాలు ఎలా అమలవుతున్నాయి

- జిల్లా ప్రత్యేకాధికారి హరి చందన



నవతెలంగాణ-కంది

ప్రభుత్వ పథకాలు ఎలా అమలవుతున్నాయని జిల్లా ప్రత్యేకాధికారి హరి చందన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని చిమ్నాపూర్ గ్రామం, సంగారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీలలో గురువారం జిల్లా కలెక్టర్ కాక్రాంతి వల్లూరుతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన విషయాలను కాలనీ వాసులు, గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఏంపీడిఓ, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనుల కొరకు నిధుల మంజూరు చేయాలని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి విన్నవించారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలంటూ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్ఈ శంకర్ నాయక్ లను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సరైన లైట్లు లేనందువల్ల పాదచారులు, వాహనదారులు రాత్రి పూట చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ఆల్విన్ కాలనీ నుండి సింఫనీ కాలనీ వరకు అక్టా గొనల్ విద్యుత్ స్తంభాలతో పాటు అధునాతన లైట్లను అమర్చాలని కోరారు. అలాగే పలు చోట్ల 20 నూతన హై మాస్ట్ లైట్లను అమార్చాలని కోరారు. పటాన్‌చెరు జాతీయ రహదారి వెడల్పు పనులు జరుగుతున్నాయని పాత విద్యుత్ స్తంభాలు రోడ్డు వెడల్పు వల్ల రోడ్డు మధ్యలోకి వస్తున్నందున పాత స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరగా ఇందుకు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారు.

రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్‌గా నారాయణ



నవతెలంగాణ- జోగిపేట : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్‌గా అందోల్ మండలం నాదులాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బానిస నారాయణ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యప్ప సురేష్ నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్ర అధ్యక్షులు, నన్ను రాష్ట్ర కన్వీనర్ గా నియమిం చినందుకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమ సమితి ముఖ్య ఉద్దేశం బీసీడీ నుంచి ఏలోకి మార్చాలనదే ముఖ్య ఎజెండా అని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లా లలో కార్యవర్గాలను ఏర్పా టు చేస్తామని ఆయన తెలిపారు. కిందిస్థాయిలో ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కార మార్గాలు వచ్చేలా చూస్తామని ఆయన తెలిపారు. ముదిరాజు విద్యార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించి కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ముదిరాజు జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. వయోవృద్ధులకు రాత్రి బడులు ఏర్పాటు చేసి వారికి విద్య బోధించాలన్నారు. గుంట భూమిలేని ప్రతి ఒక్కరికి రైతు బీమా వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజు సమస్యల పరిష్కారం కోసం సంక్షేమ సమితి నిరంతరం కృషి చేస్తుందన్నారు.

సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా

- ఆర్డిఓ పాండు

నవతెలంగాణ- జోగిపేట

సాగుకు యోగమైన భూములన్నింటికీ రైతు భరోసాను ప్రభుత్వం అందిస్తుందని జోగిపేట ఆర్డీవో పాండు అన్నారు. గురువారం మండలంలోని అందోల్, జోగుపేట మున్సిపాలిటీ, అక్సాని పల్లి, దానం పల్లి, డాకూర్, నాదులాపూర్ గ్రామలలో రెవెన్యూ అధికారులు , వ్యవసాయ అధికారులు రైతు భరోసా కోసం ఫీల్డ్ సర్వే నిర్వహించారు. ఆయా గ్రామాలలో భూములను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు భరోసా సర్వేను చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విష్ణు సాగర్, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, ఏఈఓ శ్రీకర్, మున్సిపల్, ఆయా గ్రామాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



CHANGE NAME

I, **AELDHU KRISHNAMA CHARY** S/o **A.NARSIMULU**, Aged About 49Yrs, Occ: TGRTC Conducter, R/o H.No: 4-8-63 Manjeera nagar Sangareddy, Sangareddy Dist, T.s I have Change My Name from **AELDU KRISHNAMACHARY** To **AELDHU KRISHNAMA CHARY**. As Per Aadhar Card. For all future purposes

NAME CHANGE & DATE OF BIRTH

I, EKINUDDIN KHAN S/O TAJ MOHAMMAD KHAN, Occ: Private Employee, R/o. H.No: 10-69-7, Balaji Nagar, Bandlaguda, Ramachandrapuram (M), Sangareddy (D), Telangana. my correct Date of Birth is **12/06/1995** , and have changed my name from **S K RAJU S/O S K TAJ MOHAMMAD** to **EKINUDDIN KHAN S/o TAJ MOHAMMAD KHAN** for all future purposes.

ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్న వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ, కె వెంకటాపూర్, నందిగామ గ్రామాలలో రైతు భరోసాకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ డాటా కరెక్షన్ చేయడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రైతు భరోసా కోసం గ్రామాల లో రైతుల వద్దకు వెళ్లి పరిశీలించడం జరుగుతుందన్నారు. మండలంలోని రైతులందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి, ఆర్ఐ ఇమాద్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఏ ఈ ఓ లు శ్రీలత ,మౌనిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

మెదక్

శుక్రవారం | 17 జనవరి 2025 | www.navatelangana.com

కౌలు డబ్బుల కోసం సెల్ టవర్ ఎక్కి వృద్ధుడి హల్ చల్

- సముదాయించి కిందికి దింపిన పోలీసులు

నవతెలంగాణ-నిజాంపేట



కౌలు డబ్బుల విషయంలో తనకు న్యాయం చేయాలని ఓ రైతు సెల్ టవర్ ఎక్కి హల్ చల్ సృష్టించిన ఉదంతం నిజాంపేట మండల కేంద్రంలో గురువారం జరిగింది. నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన బొమ్మ చిన్న నారాయణ అనే వృద్ధుడు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పొలంను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. భూ యజమాని శ్రీనివాస్ రెడ్డి కౌలు డబ్బులు ఇవ్వడం లేదని నారాయణ ఆరోపించారు. దీనితో మనస్తాపానికి గురైన నారాయణ సెల్ టవర్ ఎక్కి తన అవేదన ను వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, సిబ్బందితో కలిసి వృద్ధుడిని సముదాయించి కిందికి దింపారు.

కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటకొస్తారు

నవతెలంగాణ-శివ్వంపేట



బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్‌పై కక్షపూరితంగా పెట్టిన ఈడి, మనిలాండరింగ్ లాంటి అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటపడతారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం ఆయన శివ్వంపేటలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశిష్టతను ప్రపంచ నలుమూలల చాటిచెప్పడానికి,హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచడానికే కేటీఆర్ కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ కార్ రేసులను పారదర్శకంగా నిర్వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీల అమలును ప్రశ్నించినందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈడి, మనిలాండరింగ్ కేసులు నమోదు చేయిస్తోందని అయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ నాయకులకు ఇలాంటి కేసులు కొత్తేమి కాదని, కేటీఆర్ పక్షాన న్యాయం తప్పకుండ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గంగాయిపల్లిలో కొనసాగుతున్న ఆరాధనోత్సవాలు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని గంగాయిపల్లి గ్రామంలోని ఓంపాజిల్ నగర్ అప్పగారి ఆశ్రమంలో రెండవ రోజు గురువారం ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు బొట్టు నర్సిములు చిష్తి, నాయబ్ దాస్ చిష్తి ఆధ్వర్యంలో ప్రారంభమైన 43వ సంవత్సర ఆరాధనోత్సవాలు భక్తుల సంకీర్తనలు, అప్పగారి దివ్యసూక్త భజనలు, సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, పుష్పాలంకరణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన అప్పగారి భక్తులతో ఓంపాజిల్ నగర్ అప్పగారి ఆశ్రమం సందడిగా మారింది. నేడు శుక్రవారం వేదాంత హారతి, ఖురాన్ పఠనం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ 2006-07 బ్యాచ్‌కి చెందిన, పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఆనాడు చదువు చెప్పిన గురువుల వలన తాము ఈ స్థాయిలో ఉన్నామన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పించి జ్ఞానవంతులను చేయడమే ఉపాధ్యాయుల పాత్ర గొప్పదన్నారు. వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నప్పటికీ ఇక్కడికి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరోత్తమ రెడ్డి, రాజశేఖర్, సంజీవులు, నరసింహారావు, వెంకటస్వామి, , టి శ్రీనివాస్, దేవేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ

- తహసీల్దార్ కృష్ణ

నవతెలంగాణ-వెల్దుర్తి



ప్రభుత్వ పథకాల లబ్దిదారుల క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా సజావుగా పూర్తి చేయాలని తహశీల్దార్ కృష్ణ తెలిపారు. 26 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేలో ఆర్ఐ వ్యవసాయ అధికారులు పంచాయతీ కార్యదర్శులు బృందాలుగా ఏర్పడి మండలంలోని సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. ఉప్పు లింగాపూర్, ధర్మారం, మంగళపర్తి బండ పోసాని పల్లి హస్తాన్పూర్ గ్రామాల్లో సర్వే నిర్వహించి సాగుకు ఉపయోగం లేని భూములను గుర్తించాలన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో తహసీల్దార్, స్థానిక ఎంపిడిఓ ఆనంద్, మండల వ్యవసాయ అధికారి యాదగిరి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన పథకాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన విధి విధానాలను గ్రామస్థాయి అధికారులకు సంక్షిప్తంగా తెలిపారు. సమావేశం అనంతరం వల్లూరు, శేరిపల్లి గ్రామాలలో అధికారులు టీంలుగా ఏర్పడి సర్వే చేశారు. ఈ నెల 20 వరకు రోజుకు రెండు గ్రామాల చొప్పున నిర్వహించడం జరుగుతుందని, తదనంతరం సర్వేలో సేకరించిన వివరాలను 21వ తేదీ నుంచి 24 వరకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులు, ప్రజల చేత ఆమోదింప బడిన వారి పట్టికను ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, నాయబ్ తహసీల్దార్ అనూష రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విజృంభణ, దివ్య, రెవిన్యూ గిర్దావర్ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేశవనగర్ కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని మహిళల వినతి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణం లో బుధ, గురువారం రెండు రోజులపాటు జరిగిన ఓ కిరాణా పతంగి దుకాణదారుడుపై జరిగిన దాడిలో భాగంగా తమకు ప్రాణ భయం ఉందంటూ కేశవ నగర్ కాలనీ మహిళలు భయాందోళనలకు గురవు తున్నారు. ఈ సందర్భంగా కేశవనగర్ కాలనీ మహిళలు గురువారం ఉదయం విలేకర్లతో మాట్లాడుతూ పతంగి దుకాణదారుడి యాజమానితో జరిగిన గొడవలో సిక్కులు దాదాపు 15 మంది యువకులు కాలనీలో మిమ్మల్ని చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని తమకు ప్రాణభయం ఉందని, మహిళలు ఆందోళనకు గురయ్యారు. ఈ సంఘటనపై పట్టణంలోని ప్రజాప్రతినిధులు, పోలీసులు పట్టించుకోని తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని, తూప్రాన్ పోలీసులను కేశవనగర్ కాలనీ మహిళలు కోరారు.

ప్రభుత్వ పథకాల అమలుకు సర్వే ప్రారంభం

- కాట్రియాల గ్రామంలో సర్వే తీరు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు రామాయంపేట మండలంలోని కాట్రియాలల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుంచి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కలెక్టర్ వెంట రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, రామాయంపేట తహశీల్దార్ రజని, మండల అభివృద్ధి అధికారి, ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్‌లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- మెదక్ ఆర్డీవో రమాదేవి

నవతెలంగాణ-మెదక్



క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. మెదక్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును గురువారం ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి 24 వరకు గ్రామ సభలు

- అర్హులకే ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలో ఈ నెల 20వ తేది నుంచి 24వ తేది వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హులకే ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తహశీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు చెందాలంటే అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధానంలో తగు సూచనలు చేశారు. మండలంలోని అధికారుల సమన్వ యంతో అందరూ మూడు టీములుగా ఏర్పడి తహసిల్దార్ కార్యాలయ ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారుల ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయ కలయికతో ఈ నెల 20వ తేది నుంచి 24వ తేది వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్ ఐ ఇమాద్, ఆర్ ఐ ప్రీతి, సీనియర్ అసిస్టెం ట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల కార్యదర్శులు, పాల్గొన్నారు.

రైతులందరు సాగు పనులు చేయాలి

నవతెలంగాణ టేక్మాల్



రైతులందరూ తమ భూములలో సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టేక్మాల్ మండలంలోని బొడమట్పల్లి, షాబాద్, ఎల్లస్పూర్, మల్కాపూర్ గ్రామాలలో రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన భూమి మరియు వ్యవసాయ యోగ్యం కాని భూమిని రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్ధారణ చేశారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు తమ భూములలో సాగు చేసి పంటలు వేసుకోవాలన్నారు. పంట సాగు చేయని భూములను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా రైతులు తమ భూములను దుక్కి దున్నించుకొని చదును చేసి పంటలు వేసుకునేందుకు అనుగుణంగా తయారు చేసుకోవాలన్నారు. సర్వే ఆధారంగానే భవిష్య త్తులో ప్రభుత్వం ప్రకటించే రైతు భరోసాకు అర్హులన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల. ప్రవీణ్. లక్ష్మి. రైతులు ఉన్నారు

పతంగి విషయమై గొడవ, ఒకరికి గాయాలు

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ పట్టణంలోని కేశవ నగర్ కాలనీలో సిక్కు సామాజిక వర్గం కత్తులతో ఓ కిరాణా దుకాణ యాజమానిపై దాడి చేశారు. కిరాణా యాజమాని సంక్రాంతి పండగ సందర్భంగా పతంగులు, మాంజాదారం అమ్ముతున్నారు. కిరాణా దుకాణంలో బుధవారం పతంగి కొనుగోలుకు వచ్చిన ఓ వ్యక్తి కొనుగోలు విషయంలో గొడవ పడ్డాడు. అధిక ధరలకు గాలిపటాలు, మంజాదారం విక్రయిస్తున్నారని, తక్కువ ధరకు ఇవ్వాలని షాప్ యజమాని గణేష్‌తో గొడవకు దిగారు. షాప్ ముందు గొడవకు దిగి అడ్డు వచ్చిన వారిపై దాడి చేసి, షాపు యజమాని ఇంటి లోపలికి వెళ్లి తల్వార్లతో దాడి చేసి బీభత్సం చేశారు. పతంగుల యజమాని, మరో వ్యక్తి మధ్య తోపులాట జరిగిన అనంతరం షాపులోని గాలిపటాలను పూర్తిగా చింపివేసి, షాపులోని వస్తువులు, బైక్‌ని ధ్వంసం చేశారు. పతంగి వివాదం నేపథ్యంలో ఆ సామాజిక వర్గాన్ని పిలిపించి, పతంగుల దుకాణంపై దాడి చేయడంతోపాటు అడ్డు వచ్చిన వారిని తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి తలపై తీవ్రంగా గాయపరిచి, పలువురుపై దాడి చేశారు.ఈ ఘటన జరిగిన సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, ఘటనా స్థలానికి వెళ్లి గొడవ జరిగిన ప్రాంతాన్ని ఇంటిని పరిశీలించి పోలీసులు పంచనామా నిర్వహించారు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తూప్రాన్ ఎస్సై జి.శివానందం తెలిపారు

ఆరు గ్యారంటీలు అమలు చేయలేకనే అక్రమ కేసులు

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ఆరుగ్యారంటీలు అమలుపరచలేక, అది ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫార్ములా ఈ రేసింగ్ అనేది కాలుష్యం నివారణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రికల్ వాహనాల అవగాహన కోసం ఏర్పాటు చేసేదని దానికి 55 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్టుగా ఫార్ములా ఈ రేసింగ్ నిర్వాహకులు అధికారు చెప్పిన కాంగ్రెస్ అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. అధికారికంగా 55 కోట్లు ఖర్చు అయినట్టుగా లెక్కలు ఉన్న కేటీఆర్ పై కక్ష సాధింపుగా కేసు నమోదు చేశారని ఆరు గారెంటీలు అమలు పరచలేక కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆమె అన్నారు.6 గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా, తులం బంగారం, మరెన్నో ఉన్నాయని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత భావం కలిగే సమయంలో ఇలాంటి అక్రమ కేసులు పెట్టి అందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మాజీ జెడ్పిటిసి బబ్యనాయక్, నాయకులు శేఖర్ సత్యం గౌడ్ టిఆర్ఎస్ నాయకులు ఎల్లం కౌన్సిలర్ రామచందర్ నాయకులు సంతోష్ రెడ్డి జగదీష్ పంబల్ల బిక్షపతి తదితరులు ఉన్నారు.

గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-శివ్వంపేట



గ్రామాలలో పశు సంపదను పెంపొందించేందు కు పశుసంవర్ధక శాఖ సహ కారంతో అందిస్తున్న గోపా లమిత్ర సేవలను అన్నదా తలు అన్నివిధాలా వినియో గించుకోవాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ సంధ్యారాణి అన్నారు. గురువారం మండలంలోని చెంది గ్రామంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో గోపాలమిత్ర సూపర్ వైసర్ మన్నెగళ్ల సత్యనారాయణతో కలిసి పాల్గొని పశువులకు ఉచితంగా నట్టల మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గోపాలమిత్ర ద్వారా గ్రామంలోని గర్భాధారణ పొందిన 5 గేదెలకు, 12 గేదెలకు సాధారణ చికిత్సలు, పరీక్షలు నిర్వహించి, 15 దూడలకు సంబంధించి నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినదన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామలలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించాలని ఆమె గోపాలమిత్ర సూపర్ వైసర్ సత్యనారాయణకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర గణేష్, గోపాల్, గ్రామ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుభరోసా కోసం వివరాల సేకరణ

నవతెలంగాణ-శివ్వంపేట



రైతన్నలకు పంట పెట్టుబడి సాయం రైతుభ రోసా పథకం అమలుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశా లతో గురువారం నాలుగు బృందాలుగా రెవిన్యూ అధికా రులు గ్రామలలో సందర్శించారు. వ్యవసాయేతర భూములు, వెంచర్లు, కట్టడాలు కలిగిన భూములు, గ్రామాన్ని అనుకోని ఉండి ఇండ్లు నిర్మించిన భూములను పరిశీలించారు. మండలంలోని అల్లీపూర్, పెద్దగొట్టిముక్కుల, శబాష్ పల్లి, మగ్దుంపూర్ గ్రామాలలో రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు వివరాలు సేకరించారు. అత్యంత పారదర్శకంగా రైతులకు నష్టం కలగకుండా రైతుభరోసా సాయం అందించడానికి అధికారులు క్షేత్రస్థాయిలో సాగుభూముల వివరాలను సేకరించాలన్నారు.

11వ వార్డు పడాల పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సి పాలిటీ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో గురు వారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో సమస్య లు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. కంటి చూపు సమస్య ఉన్నవారికి కండ్లజోడు లేజర్ కంటి ఆపరేషన్ వంటి చికిత్సలను కూడా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టెల ఆంజనేయులు యాదవ్, సిద్ధిరాములు గౌడ్, లంబ లవర్ కుమార్, వర్గంటి స్వామి, గౌతమ్ గౌడ్, వెంకటేష్ యాదవ్, ముకద్దం నర్సింగ్ రావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫీజు చెల్లించాలి



- డీఈవో రాధా కిషన్

నవతెలంగాణ-మెదక్ : మార్చి-2025 యస్.యస్.సి. పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు తత్కాల్ స్కీమ్ ద్వారా ఫీజు చెల్లించుటకు గడువు తేదీలు ప్రకటించడం జరిగిందని డిఈఓ రాధాకృష్ణ తెలిపారు. విద్యార్థులు 22వ తేదిలోగా ఫీజులు చెల్లించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు 24వ తేదిలోగా ఎఎంఆర్ఎస్ కార్యాలయములో సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో విద్యార్థుల వివరాలను 23 తేదీ అప్‌లోడ్ చేయాలన్నారు.

టాటా ఏసీ వాహనం టైర్లు చోరి



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ పట్టణంలో ఇంటి ముందు పార్కు చేసిన టాటా ఏసి వాహనం టైర్లు బుధవారం అర్ధరాత్రి చోరీకి గురయ్యాయి. ఈ సందర్భం గా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామానికి చెందిన పిట్టల చెన్నయ్య తూప్రాన్ పట్టణంలోని చిల్డ్రన్స్ హై స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్నాడు. తన టాటా ఏస్ వాహనం ఇంటి ముందు రాత్రి పార్కు చేసి ఎప్పటిలాగే ఇంట్లో నిద్ర దీంతో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు పార్కు చేసిన టాటా ఏస్ వాహనం టైర్లు చోరీకి గురయ్యాయని బాధితుడు తెలిపాడు.

ఇస్లాంపూర్‌లో ముగిసిన రాములోరి జాతర

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప గుట్టపై రాములోరి జాతర ఘనంగా రెండు రోజుల నుంచి ఘనంగా కొనసాగుతున్నది. ఈ జాతర సందర్భంగా ఆలయ అర్చకులు ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జాతర ఉత్సవాలలో మహాత్మా గాంధీ వేషధారణలో ఒక బాలుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప గుట్ట రాములోరి జాతరలో ఎస్సై జి.శివానందం ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సుకన్య రమేష్, పంచాయతీ కార్యదర్శి కల్పన, ఆలయ కమిటీ బాధ్యులు సురేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,తిరుపతిరెడ్డి, దుర్గారెడ్డి, భాస్కర్,మధు, ఆలయ పూజారులు ఆత్రేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పాత పంటల జాతర బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-న్యాల్‌కల్ : శంశోల్లపూర్ గ్రామంలో డిడిఎస్ ఆధ్వర్యంలో పాత పంటల జాతర బండ్ల ఊరేగింపు డప్పు చప్పులతో నిర్వహించారు. మహిళలు చిన్నారులు విధుల గుండా ఆటపాటలతో పాత పంటల గురించి వివరించారు. పాత పంటలకు మంచి పోషకాలు కలిగి ఉంటాయని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, నరసింహులు డిడిఎస్ సంఘాలు సిబ్బంది మంజుల, చిన్న, నరసమ్మ, విజయలక్ష్మి, మహిళలు గ్రామస్తులు ఉన్నారు ...

ప్రజా సేవకుడు సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- కొల్చారం : ప్రజా సేవకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ సంవత్సర కాలంలోనే 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ అన్నారు. గురువారం కొల్చారం మండలంలోని రంగంపేట సహకార సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, సోమన్నగారి రవీందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే తూచా తప్పకుండా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్, రంగంపేట గ్రామ అధ్యక్షులు గొండ కృష్ణ, నాయకులు జనార్దన్ రెడ్డి, అంజా గౌడ్, దుర్గేష్ గౌడ్, బండి రమేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు,అధికారులకు మధ్య వారధిగా 'నవతెలంగాణ'



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేసేది 'నవతెలంగాణ' దినపత్రిక అని తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో గణేష్ రెడ్డి ఎస్సై పరశురాం, ఏపీఎం డాకయ్యలు అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలం పరిషత్ కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక నూతన 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు, అండగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం చేసే దిశగా రైతులకు ప్రజల మధ్య ఈ యొక్క నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జర్నలిస్టు మిరుదొడ్డి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, చెన్నై భూపాల్ గౌడ్, కనకా రెడ్డి, అల్లిబిల్లి కుమార్, సుదర్శన్ రాధాకృష్ణ, తోకల నగేష్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సుభాష్,ఐకేపీ సీసీ శ్రీనివాస్‌తో పాటు ఎంపీడీవో, తహసీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

సిద్దిపేట

శుక్రవారం | 17 జనవరి 2025 | www.navatelangana.com

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టపరమైన చర్య

-మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ తెలిపారు. హైద్రాబాద్ రోడ్డులో గల నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు అడ్డంగా ఉందని బ్రిడ్జి సైడ్ వాళ్లను కాంప్లెక్స్ యజమాని కూలగొట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ గురువారం మాట్లాడుతూ బ్రిడ్జి మీద ఉన్న పూల మొక్కలను, ప్రభుత్వ ఆస్తులను డ్యామేజ్ చేశారని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన సంతోష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వన్ టౌన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఫిర్యాద మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ వాసుదేవరావు తెలిపారు.

సర్వేలో తమ పేర్లు లేవని గ్రామస్తుల ఆవేదన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాల మాకుల గ్రామంలో చేపట్టిన సర్వేలో తమ పేర్లు లేవని, అధికారుల తప్పిదం వలన కేవలం 90 మంది పేర్లు వచ్చాయని గ్రామస్తుల ఆవేదన.. ప్రజాపాలన లో చేసుకున్న దరఖాస్తు లను పరిగణన లోకి తీసుకోవాలని గ్రామస్తులు విన్నవించారు. అనంతరం లిస్టు ప్రకారం ఇంటింటా తిరిగి అధికారులు సర్వే చేశారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖాతా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అనంతారం మల్లయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. గ్రామస్తులు ఫోన్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు తెలియజేశారు. తక్షణమే స్పందించిన హరీశ్ రావు రూ.5 వేలను పంపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెపల్లి రాములు, బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎర్ర గణేశ్, నార్దాస్ పరమేశ్వర్, కొలకాని సాయిలు, చల్లా కిష్టారెడ్డి, వేముల శ్రీనివాస్, కొలకాని సంపత్, యం. నాగార్జున, అనంతరం రఘుపతి, ఘణపూర్, ఖాతా గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెరిఫికేషన్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో గురువారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు తదితర నాలుగు స్కీముల దరఖాస్తులను ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ చేశామని ఎంపీడీఓ బి.లక్ష్మప్ప తెలిపారు. వెరిఫికేషన్ టీంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయసూర్య, రెవెన్యూ సిబ్బంది, ఏఈఓలు, అగ్రికల్చర్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18న అశుపద్య కవిత సాహిత్య కార్యక్రమం



నవతెలంగాణ-సిద్దిపేట

జనవరి 18న సిద్దిపేట పట్టణంలోని హరిహరా రెసిడెన్సి సమీపంలో గల లలిత చంద్రమౌళీశ్వర దేవాలయ మాసోత్స వాల్లో భాగంగా అష్టావధాని బండకాడి అంజయ్యచే అశు కవితా పద్య కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు పండరి రాధాకృష్ణ, కవి ఉండ్రాళ్ళ రాజేశం తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ సాహిత్య కార్యక్రమంతో పాటు, దేవతామూర్తుల అభిషేకము, అన్నదాన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కలవని, కవి, రచయితలు, సాహితీ ప్రియులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

19న సిద్దిపేటకు మందకృష్ణ మాదిగ రాక



నవతెలంగాణ-సిద్దిపేట

ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయ డంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మందకృష్ణ మాదిగ జిల్లాలా పర్యటనలో భాగంగా ఈ నెల 19న సిద్దిపేటకు ఆయన వస్తున్నట్లు ఎంఎస్‌పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పరుశురామ్ మాదిగ తెలిపారు. గురువారం పట్టణంలోని టీజేఆర్ భవన్‌లో వివిధ సంఘాల నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగా రాకను విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, యాదగిరి మాదిగ, ప్రకాష్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ, రమేష్ మాదిగ, రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి డప్పులు..లక్ష గొంతులు



నవతెలంగాణ-అక్కన్నపేట

ఫిబ్రవరి 7న హైదరాబాద్ వేదికగా నిర్వహించే వెయ్యి డప్పులు..లక్ష గొంతులు సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు ముత్యాల శ్యామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడం కోసం బీసీ వర్గాల నుంచి కూడా మద్దతు లభిస్తుందన్నారు. క్యూ న్యూస్ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సభ నిర్వహించడానికి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మాదిగల రక్షణ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సభను విజయవంతం చేయాలని కోరారు.

రేషన్ కార్డు ఎంపిక సర్వే కార్యక్రమం



నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం రేషన్ కార్డు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చేయడం జరిగింది. నంగునూరు లో మొత్తంగా మొదట విడతలో 108 మందికి రేషన్ కార్డు రావడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పేరు రాని వారు అధైర్య పడవద్దని చెప్పారు .రెండో విడతలో ఇప్పిస్తామని తెలియజేశారు. మార్పులు, చేర్పులు అన్ని గ్రామ సభ నిర్వహించి సమస్య పరిష్కారంకై కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత,నంగునూరు రెవిన్యూ ఇన్స్ పెక్టర్ లింగం,గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరులో ఘనంగా బొడ్రాయి పండుగ





నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో బొడ్రాయి పండుగ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బొడ్రాయికి జల కడవలతో జలాభిషేకం నిర్వహించారు. అన్ని కులాలు తమ తమ కులదేవతలకు బోనాలు చెల్లించారు. అనంతరం గ్రామస్తులు బొడ్రాయి బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఇద్దరినీ ఆకలి చంపేసింది..

- 20 ఏండ్ల తర్వాత మళ్లీ ఆకలి చావులు, ఆత్మహత్యలు.
- అవ్వ.. నా పిల్లలు పైలం.. తల్లితో నాగమణి

నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దర్శనం నాగమణి (32) ఈనెల 5న అనారోగ్యంతో కన్ను మూసింది. నాగమణికి షాద్నగర్ చెందిన నర్సింహులును ఇల్లరికం పెళ్లి చేసుకుంది. ఈ దంపతులకు ముగ్గురు మగ పిల్లలు. రాజేంద్ర మూడో తరగతి, హరికృష్ణ రెండో తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతు న్నారు. నాలుగేండ్ల చందు ఉన్నారు. అత్యంత పేదరికంలో ఈ కుటుంబం కాలం గడుపుతుంది. కనీసం తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు సరిగా లేదు. గుంటెడు భూమి కూడా లేదు. గ్రామంలో కూలి నాలి చేసుకొని జీవనం గడుపుతున్న కుటుంబం ఇది. రెక్కలు ముక్కలు చేసుకుంటే తప్ప డొక్క నిండదు. ఇలాంటి కుటుంబానికి ఆరోగ్యాలు బాగా లేకపోవడంతో నాగమణికి గత నెల రోజులుగా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. నాగమణికి రక్తహీనత పౌష్టికాహారం లోపం ఉందని బంధువులకు చెప్పారు. విశ్రాంతి తీసుకుంటే బాగుంటుందని డాక్టర్లు తెలిపారు. వీటికి తోడు ఆర్థిక ఇబ్బందులతో పౌష్టికాహారం దేవుడు ఎరుగు, అయితే ఇంకా బలహీనపడుతుందని సమీప బంధువులు సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించగా పస్కల్ అయినట్లు గుర్తించారు. దీనికి తోడు నాగమణికి అప్పుడప్పుడు ఫిట్స్ వస్తాయని కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ల సూచన మేరకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వారం రోజులుగా ఐసీయూలో పెట్టి చికిత్స చేసిన ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో డాక్టర్లు సూచన మేరకు ఈనెల 5న బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి నాగమణిని తీసుకొచ్చారు. అయితే భార్య నాగమణి గాంధీ ఆసుపత్రిలో ఉండగానే ఆమె భర్త నర్సింలు డబ్బులు, తిండి లేక అక్కడనే తప్పిపోయాడు.

> ఆ ఇద్దరిని ఆకలి చంపేసింది.. కాయ కష్టం చేసుకునేందుకు ఆరోగ్యం సహకరించకపోవడం, సమాజం ఆదుకోకపోవడంతో ఆ కుటుంబంలో ఆరు నెలల్లో తిండి లేక ఆకలీ ఇద్దరినీ మింగేసింది. వంట చేసుకునేందుకు బియ్యము లేకపోవడంతో తెలిసినవారు చేసిన రెండు అంకెల సాయం కేవలం దాహార్తి తీర్చుకు నేందుకు ఊళ్లో కల్లును అప్పుడప్పుడు తాగేవారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1995 నుంచి 2005 ఏదాది వరకు కరువు కాటకంతో ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు జరిగాయి. ఆ తర్వాత రైతు ఆత్మహత్యలు అప్పుడప్పుడు జరుగుతున్నప్పటికీ ఆకలి చావు మాత్రం 20 ఏండ్ల తర్వాత ఒకే ఇంటిలో ఇద్దరిని తినేసిందని గ్రామస్తులు, సమీప బంధువులు ఆవేదన చెందుతున్నారు.





వారిని వీరిని సమాచారం తెలుసుకొని భార్య చనిపోయిన ఐదు రోజులకు గ్రామానికి చేరుకున్నారు. పౌష్టికాహారం కారణంగా పిల్లల ఎదుగుదల, ముఖం మీద మచ్చలు ఏర్పడుతున్నాయి. గడిచిన ఏడాది 9వ నెలలో నాగమణి తండ్రి మురళి కూడా అనారోగ్యంతో కడుపునిండా తిండి లేక ప్రాణాలు వదిలారు.

నా పిల్లలు పైలమమ్మ... తల్లితో నాగమణి



నా ప్రాణం నా చేతిలో లేదు. నా జీవి ఎప్పుడైనా వెళ్లిపోవచ్చు. నా ముగ్గురు పిల్లలు నీకు అప్పగిస్తున్న పైలమమ్మ. అంటూ కన్ను మూసింది. గ్రామస్తులు, బంధువులు చందాలు వేసుకొని అంత్యక్రియలు చేశారు. ఈ విషయం అక్కడికి వెళ్లిన సామాజిక కార్యకర్తలకు ఇతరులకు నాగమణి తల్లి కళమ్మ ఏడుస్తూ చెప్పింది.

అన్నం కోసమే..మూడు రోజులకే స్కూలుకు

ఇంటిలో తినేందుకు బియ్యం గింజలు లేవు. తల్లి చనిపోయి పిల్లలు పస్తులు ఉండుడు ఎందుకని తల్లి చనిపోయినంక మూడు రోజులకే పాఠశాలకు పంపింది. మూడు రోజులే అయింది. ఇప్పుడే ఎందుకంటే ఇంటిలో బియ్యం లేవు అక్కడైనా పాఠశాలలో అన్నం తిని కడుపు నింపుకొంటారని పంపినట్లు కళమ్మ కన్నీరు పెడుతూ చెప్పింది. ప్రస్తుతం ఆ ముగ్గురు పిల్లలను అమ్మమ్మ కలమ్మ సమీపంలోని టీ కొట్టులో పాచి పని చేస్తూ సాదుకుంటుంది. ఆకలి తెలియదంటే కల్లు తాగుతే మర్చిపోతాం చెపుతుంది. ప్రతిరోజు ఒక కల్లు సీసా తాగి నిద్రపోతున్న అని అంటుంది. తండ్రి మురళి, కూతురు నాగమణి చావులు ఆకలి చావులేనని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డు ఉన్నందున ఆకలి చావుగా పరిగణించలేదు. వచ్చే ఆరు కిలోల బియ్యం ఎన్ని రోజులు ఆ కుటుంబానికి కడుపు నింపలేదు. పౌష్టికాహారం అంటే బియ్యం ఒకటే కాదని పలువురు గ్రామస్తులు వాపోయారు. ఏది ఏమైనా గజ్వేల్ ప్రాంతంలో మళ్లీ ఆకలి చావులు ప్రారంభమై అట్లు కనిపిస్తుంది.

ఆ ఇంటిలో ఉన్న ఆస్తులు..

ఆ ఇంటిలో 20 కిలోల బియ్యం, రెండు ప్లాస్టిక్ బిందెలు, రెండు కిలోల టమాటాలు, అర్ధ కిలో ఉల్లిగడ్డ, రెండు వండుకునే గిన్నెలు, ఒక గ్లాసు, గ్యాస్ లేని సిలిండర్, పనికిరాని స్టవ్, ముగ్గురు పిల్లలకు రెండు డ్రెస్సులు, పనికిరాని టీవీ, ఒక డప్పు, పనికిరాని డప్పు, తిరగని ఫ్యాను, చనిపోయిన నాగమణి తండ్రి మురళి ఫోటో ఆ ఇంటిలో ఉన్న ఆస్తులు ఇవే..



ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.



నాగమణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. పిల్లలను రెసిడెన్షియస్ పాఠశాలలో చేర్చాలి. పిల్లలను సాదుతున్న అమ్మమ్మ కలమ్మకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని నిలబెట్టాలి. ఆకలి చావులను ప్రభుత్వం నివారించాలి.

-ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త పులి రాజు

మానవత్వం పరిమళించిన వేళ..

- వైద్య చికిత్సకు పలువురి దాతల సాయం



నవతెలంగాణ-బెజ్జంకి

వైద్య చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని స్థానిక యువత సామాజిక మాధ్యమంలో విజ్ఞప్తి చేయడంతో పలువురు దాతలు మానవత్వంతో స్పందించడంతో మానవత్వం పరిమళించింది. మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లికి చెందిన బోనగిరి మహేందర్ ఈ నెల 14న రాత్రి సమయంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో మేరుగైన చికిత్సకు కరీంనగర్‌లో ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన మహేందర్ చికిత్సకు దాతలు ఆర్థిక సాయం అందజేయాలని స్థానిక యువత సామాజిక మాధ్యమంలో చేసిన విజ్ఞప్తికి పలువురు దాతలు స్పందించి సుమారు రూ.50 వేల ఆర్థిక సాయమందజేశారు. దాతలు అందజేసిన నగదును గురువారం ఆస్పత్రి ఆవరణం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్టు పట్టణ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోనగిరి రాజ్ కుమార్ తెలిపారు.

మాజీ సర్పంచ్ అధ్వర్యంలో..

మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య అధ్వర్యంలో పలువురి దాతల నుంచి ఆర్థిక సాయం సేకరించారు. దాతలు అందజేసిన సుమారు రూ.90వేలు నగదును కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి వద్ద బాధితుని కుటుంబ సభ్యులకు నర్సయ్య స్థానిక యువత సమక్షంలో అందజేశారు. మహేందర్ మేరుగైన చికిత్సకు మానవత్వంతో ఆర్థిక సాయమందజేసిన దాతలకు మాజీ సర్పంచ్, స్థానిక యువకులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

స్నేహం ఫౌండేషన్ సాయం

స్నేహం ఫౌండేషన్ అధ్వర్యంలో రూ.15 వేలు ఆర్థిక సాయమందజేసినట్టు స్నేహం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అజీమ్ తెలిపారు. ఆపదలో బాధిత కుటుంబానికి తోచిన విధంగా ఆర్థిక సాయమందజేసి దాతలు మానవత్వం చాటాలని స్నేహం ఫౌండేషన్ సభ్యులు కోరారు.

క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

- వైద్య ఆరోగ్యశాఖ ఓఎస్‌డీ శ్రీనివాసరావు, నావి రిటైర్డ్ సీఈవో పుష్పలత



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కప్పు పేరుతో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని వైద్య ఆరోగ్యశాఖ ఓఎస్‌డీ శ్రీనివాసరావు, నావి రిటైర్డ్ సీఈవో పుష్పలతలు అన్నారు. స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ కప్ టోర్నమెంట్‌ను గురువారం వారు తిలకించారు. కమ్మర్లపల్లి, ఊరతాండ జట్లు తలపడగా, కమ్మర్లపల్లి గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ప్రసాద్, రెండో మ్యాచ్-ముదిరాజ్ కింగ్స్, నంగునూరు ఐకాన్స్ మధ్య, నంగునూరు ఐకాన్ గెలుపొందగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లక్ష్మీ మణికాంత్, మొట్టమొదటి సారి ఈ సీజన్ వన్‌లో హైట్రిక్‌ను మొదటి బౌలర్ గా లక్ష్మి మణికాంత్ దక్కించుకున్నారు. మూడో మ్యాచ్- హనుమాన్ 2008, రాఘవపూర్ ఫ్రెండ్స్ జట్ల మధ్య రాఘవపూర్ ఫ్రెండ్స్ గెలవగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సంతోష్ రెడ్డి, నాలుగో మ్యాచ్‌లో కేకేసి రాయల్స్, మారుతి టీం జట్ల మధ్య మారుతి టీం గెలవగా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ నవీన్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు బ్లాంకెట్స్ పంపిణీ

- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

కేరింగ్ హాండ్స్ ట్రస్ట్ వారి సహకారంతో నిరాశ్రయులకు, సీనియర్ సిటిజన్స్‌కు బ్లాంకెట్స్ అండ్ బెడ్ షీట్స్ పంపిణీ చేసినట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి ఆదేశాల మేరకు లార్డు నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాంని నిర్వహించారు. అనంతరం వారితో మాట్లాడుతూ వారి మంచి చెడులని అడిగి తెలుసుకున్నారు. వారి హక్కులు, బెనిఫిట్స్ గురుంచి తెలియచేసారు. ఆస్తి ఉండి పిల్లల ఆదరణ లేక నిరాశ్రయులై వారి పిల్లల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు. వారికి ఎటువంటి సమస్యలున్న జిల్లా న్యాయసేవాధికార ఆఫీస్ కు వచ్చి తెలియచేయాలని తెలిపారు. ఈ కార్యక్రములో లార్డు నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రం మేనేజర్ రజిత, న్యాయసేవ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ కార్డులు రావా..?

- గ్రామస్తుల ఆవేదనతో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు




నవతెలంగాణ-నంగునూరు

నాలుగేండ్లుగా కొత్త రేషన్ కార్డులు రాక ఇబ్బందులు పడుతున్నాం.. అధికారుల తప్పిదంతో సర్వే లీస్ట్ లో మా పేర్లు గల్లంతయ్యాయని పాలమాకుల గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గురువారం నంగునూరు, పాలమాకుల, గట్ల మల్యాల, సంతోష్ నగర్, కోనాయిపల్లి గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిం చారు. పాలమాకులలో తహసీల్దార్ సరిత అధికారులతో కలసి గ్రామానికి చేరుకొని ఇంటింట సర్వే చేపట్టారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని ప్రశ్నించారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన జాబితా ప్రకారం సర్వే చేస్తున్నామని తహసీల్దార్ సమాధానం ఇచ్చారు. గ్రామంలో సుమారుగా తొమ్మిది వందల మంది కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నామని పూర్తి జాబితా వచ్చేంత వరకు సర్వే చేయొద్దని చెప్పారు. సర్వేను అడ్డుకోవద్దని చెప్పినా వినకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్తుల వినతి మేరకు తహసీల్దార్ సరిత జిల్లా కలెక్టర్. డిస్ట్రిక్ సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. వారి సూచన మేరకు గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అలాగే నంగునూరు, కోనాయిపల్లి గ్రామాల్లో కొత్త రేషన్ కార్డు సర్వేలో తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ అధీనంలోని భూమిలో అక్రమదారుడు కాస్తూ

- ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్
- అక్రమదారుడిని కాస్తూ నుండి తొలగించాలని ఫిర్యాదు



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ప్రభుత్వం ఆధీనంలోని భూమిలో నిబంధనలు ఉల్లంఘించి అధికారుల అండతో అక్రమదారుడు యథావిధిగా ప్రభుత్వ భూమిని కాస్తూ చేస్తున్నాడని.. భూపత్రాల్లో కాస్తూ కాలం నుండి అక్రమదా రుడిని తొలగించి అధికారులు పూర్తిస్థాయిలో ప్రభుత్వ భూమిని ఆధీనంలోకి తీసుకోవాలని ఆర్టీఐ ప్రచార కమిటీ చైర్మెన్ రాసూరి మల్లికార్జున్ జిల్లా రెవెన్యూ కలెక్టరును విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రం శివారులో సర్వేనంబర్ 962లో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిని కాస్తూ చేసుకుం టున్న అక్రమదా రుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గురువారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ కలెక్టర్ కార్యాలయంలో ఆయన చేశారు. మండల అధికారుల ప్రోత్బలం తోనే అక్రమదారుడు ప్రభుత్వ ఆధీనంలోని భూమిని కాస్తూ చేస్తున్నాడన్నారు. ఆయనతో పాటు పులి రమేష్ గౌడ్, మాంకాల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ సెల్లో అప్లికేషన్ ఇచ్చి పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

అర్హులై ఉండి సంక్షేమ పథకాల లిస్టులో పేరు రానివారు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి గ్రీవెన్స్ సెల్లో అప్లికేషన్ ఇచ్చి పేర్లు నమోదు చేసుకోగలరని ఎంపీడీవో బి.లక్ష్మప్ప సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు తదితర స్కీములకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం లబ్ధిదారుల తయారీకి రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి నంగునూరు మండలం లోని అన్ని గ్రామాల్లో మండల స్థాయి అధికారులచే ఫీల్డ్ సర్వే వెరిఫికేషన్ నేటి నుంచి ఈ నెల 20 వరకు జరుగుతుందని చెప్పారు.

ట్రాఫిక్,రోడ్డు నిబంధనలపై అవగాహన













నవతెలంగాణ-రాయపోల్

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో సీఐ లతీఫ్, రాయపోల్ మండల కేంద్రంలో ఎస్ఐ రఘుపతి రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారన్నారు. ఆటో డ్రైవర్లు ఆర్టీవో జారీచేసిన చట్ట ప్రకారమే వాహనాల్లో పరిమితికిమించి ప్రయాణికులను వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి. ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రలు కలిగివుండాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

అక్కన్నపేట : ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయడం నేరమని అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ అన్నారు. గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, వారి వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే అతిపెద్ద నేరమని, ఇలాంటి వారి వల్ల సమాజంలో ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని, ఎలాంటి వాహనానికైనా ధ్రువపత్రాలు ఉండాలని, లైసెన్సు లేని వ్యక్తులు వాహనాలు నడపకూడదని అన్నారు. ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్, పాల్గొన్నారు

తొగుట: మైనర్లతో డ్రైవింగ్ చేయిస్తే జైలు శిక్ష తప్పదని తొగుట ప్రొబిషనర్ ఎస్ఐ అరుణ్ హెచ్చరించారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిబ్బందితో కలిసి తొగుట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు, వాహన దారులకు ట్రాఫి క్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మైనర్లు బైక్ ఇచ్చి నడిపితే తండ్రులకు జైలు శిక్షతో పాటు లైసెన్స్ రద్దు అవుతుందని తెలిపారు. పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్ ఎక్కించుకోవద్దని అన్నారు. వాహనాల కు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవిం గ్ లైసెన్, ఇన్సూరె న్స్ కలిగి ఉండాలని అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

చేర్యాల : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని మద్దూరు ఎక్స్ రోడ్డు వద్ద వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలకు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గూర్చి చేర్యాల ఎస్ఐ పి.నీరేశ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి నడపవద్దని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ తోపాటు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్, సిబ్బందితో కలిసి నంగునూరు మండలం ఖాతా గ్రామంలో వాహనదారులు, యువకులు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వివరించారు.

సిద్దిపేటరూరల్: వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై అపూర్వ రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో రహదారిపై వాహనదారులకు గ్రామ ప్రజలకు యువకులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. గ్రామస్తులు రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసుకుని వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యు మెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

ప్రజా సమస్యల్ని పరిష్కరించేలా పత్రికలు కృషి చేయాలి

-ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వీ.తరణి

నవతెలంగాణ-దుబ్బాక

ప్రజా సమస్యల్ని వెలికి తీసి వార్తల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా..వాటిని పరిష్కరించేలా పత్రికలు కృషి చేయాలని ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వేముగంటి తరణి తెలిపారు. ప్రజల పక్షాన నిలబడే పత్రికల్లో **'నవతెలంగాణ'** అగ్రభాగంలో నిలుస్తుందన్నారు. గురువారం దుబ్బాకలోని జూనియర్ సివిల్ కోర్టులో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వీ.తరణి నవతెలంగాణ 2025 కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారి వెంట కోర్టు సూపరిండెంట్ సోమశేఖర్, సిబ్బంది నవీన్, నవతెలంగాణ రిపోర్టర్ బాలరాజు పలువురున్నారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి

నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

కలెక్టరేట్‌లో గురువారం జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా జి. లక్ష్మీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈయన హన్మకొండ జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖ లో సూపరింటెండెంట్‌గా పనిచేసి పదోన్నతి మీద జిల్లాకు విచ్చేశారు. ఇదివరకు డీడబ్ల్యూవో(పూర్తి అదనపు బాధ్యతల)గా విధులు నిర్వహించిన శారదా సిద్దిపేట సీడీపీఓగా తన స్వీయ బాధ్యతలు చేపట్టారు.



సాగు భూములకే రైతు భరోసా

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని కర్కపట్ల గ్రామంలో రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూములను వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది చేస్తున్న ఫీల్డ్ వెరిఫికేషను ప్రారంభిం చారు. మండల తహసీల్దార్ ఆరిఫా, ఎంపీడీవో అశోక్, మండల వ్యవసాయ అధికారి అనిల్ సందర్శించి పలు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం భూ భారతి పోర్టల్లోని సాగుకు యోగ్యమైన భూములకి మాత్రమే ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు గ్రామ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, బీజేపీ మండలాధ్యక్షుడు మోకు ఉదయ్ కుమార్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మేక మల్లేశం కాంగ్రెస్ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, సుంకోజు శ్రీశైలం , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు మనం ఫౌండేషన్ అండ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్‌లో తల్లి నాగమణి మరణంతో అనాధలుగా మారిన ముగ్గురు చిన్నారులకు మనం ఫౌండేషన్ తరవున రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ముగ్గురు చిన్నారులను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్చి చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు గొడుగు స్వామి, ప్రధాన కార్యదర్శి కనకయ్య, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు కొండల్ రెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



నవతెలంగాణ-రాయపోల్

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని సీఆర్పీ యాదగిరి అన్నారు. గురువారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో బడి మానేసిన పిల్లల సర్వేను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాలలో మాత్రమే ఉండాలి. ఈ ఏడాదిలో నిర్వహించే సర్వేలో బడి బయట పిల్లలు ఎవరు ఉన్న మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వారిని పాఠశాలలో చేర్పించేటట్లుగా ప్రతి ఒక్కరు కృషి చేయగలరని కోరారు. ఈనెల 25వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. చాలా మంది పిల్లలు మధ్యలో చదువు మానేస్తున్నారు. వారికోసం కూడా ఓపెన్ టెన్త్ ఓపెన్, ఇంటర్ వాటిని వినియోగించుకొనైన చదువు కొనసాగించాలన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత

నవతెలంగాణ-జగదేవపూర్



పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి గురువారం అందజేశారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం జగదేవపూర్ గ్రామానికి చెందిన శైలాగిరి ఆసుపత్రి డైరెక్టర్ యాదగిరి గత నెల క్రితం తన ఐ ఫోన్ ఫోన్ బస్వాపూర్ పోగొట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో ఎస్ ఐ చంద్రమోహన్ తన సిబ్బంది తో రంగంలోకి దిగి పొగిట్టుకున్న సెల్ ఫోన్ ను గుర్తించారు. సాంకేతిక సిబ్బంది నాగరాజు సెల్ బ్లాక్ చేసి గుర్తించి బదితునికి ఫోన్ అందించారు. అందించిన వారిలో ,జనార్ధన్, నాగరాజు ఉన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ. 73 లక్షలు

-33 రోజుల్లో రూ 73,14,488

-ఆలయంలో హుండీల లెక్కింపు

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ఆలయ ఈవో కే.రామాంజనేయులు ఆధ్వర్యంలో హుండీల్లోని కానుకలను లెక్కించారు. 76 రోజుల్లో మొత్తం రూ. 73,14,488 నగదు, 134 గ్రాముల బంగారు మిశ్రమం, 9 కిలోల 300 గ్రా వెండి మిశ్రమం, 26 విదేశీ కరెన్సీ నోట్లు, 10 క్వింటాళ్ల బియ్యం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. పరిశీలకులుగా మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రాగ శివరామకృష్ణ, భజన మండలి సేవ సమితి సభ్యులు కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈఓ, బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వీఆర్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకుంటూ పరస్పర యోగక్షేమాలను పంచుకున్నారు. రోజంతా ఆటపాటలతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శత సహస్ర సూర్య నమస్కారాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిద్ధిపేట



శత సహస్ర సూర్య నమస్కారాల యోగ ప్రదర్శన, రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీల పోస్టర్‌ను సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల మినీ స్టేడియంలో ఫిబ్రవరి 9న ఉదయం 6 గంటలకు వెయ్యి మంది యోగసాదాకులచే లక్ష సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఈ ప్రదర్శనను ప్రత్యక్షంగా వీక్షించి రికార్డులోకి ఈ ప్రదర్శనను నమోదు చేస్తారని చెప్పారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రథసప్తమి పురస్కరించుకొని ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇదే సందర్భంలో రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారల పోటీ కూడా జరుగుతుందని, 25 సంవత్సరాల లోపు ,ఎగువ వయస్కులకు వేరువేరుగా పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లోని విజేతలకు నగదు బహుమతులను అందిస్తామని ప్రకటించారు. ప్రదర్శనలో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్, మెడల్ అందిస్తా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ఉపాధ్యక్షులు కోమాండ్ల విక్రం రెడ్డి, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మెదక్ ఎంపీ రఘు నందన్ రావు

నవతెలంగాణ-గజ్వేల్



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఇటీవల బీజేపీ కమిటీలకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఘనంగా ఆయన సన్మానం చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదవులు పొందిన నాయకులు పార్టీ కోసం కష్టపడాలని వచ్చే అన్ని ఎన్నికల్లో మంచి ఫలితాలను తీసుకురావాలని సూచించారు. పార్టీ సూచించిన విధంగా ముందుకు సాగాలని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచి, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులను గెలిపించి ముందు వరుసలో ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లపై ఇచ్చిన హామీలను పరిశీలించి ఎత్తిచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, మండలాధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, తదితర మండలాల అధ్యక్షులున్నారు.

కుమ్మరి శాలివాహన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాయపోల్



కుమ్మరి శాలివాహన సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విక్కుర్తి రఘుపతి ఆవిష్కరించారని కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షులు బొందుగుల షాదుల్లా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ వైభవం తీసుకు వచ్చి కులవృత్తులకు ప్రభుత్వం అండగా నిలవాలని, హక్కులు, ఉపాధి కోసం కుమ్మరి శాలివాహన సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కుమ్మరి శాలివాహన సంఘం జిల్లా నాయకులు తిమ్మక్ పల్లి కుమ్మరి యాదగిరి, మండల యూత్ అధ్యక్షులు హనుమంత్ రాజు, ప్రధాన కార్యదర్శి రామారం స్వామి, కోశాధికారి ఆనాజీపూర్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు ఆనాజీపూర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిద్దిపేట పట్టణానికి చెందిన ఆర్వపల్లి హరి కిరణ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మంకాల నాగేష్ తెలిపారు. నియామక పత్రాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ హరికిరణ్‌కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన శ్రీనివాస్, రత్నకర్, ఆంజనేయులు, నగేష్, శివకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి మంకాల నవీన్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి గంపకృష్ణ మూర్తి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-జగదేవపూర్



తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, తెలంగాణ కళాకారులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మెన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన దోమ పోచయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారిణి దోమ చంద్రకళ భర్త పోచయ్య మృతి బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో చంద్రకళ కీలక పాత్ర పోషించడానికి పోచయ్య కారణం అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్ద యాదగిరి, రాజు, పెరిక సునీత, లావణ్య, అరుణ, లలిత తదితరులు ఉన్నారు.

రైతు భరోసా కోసం సాగు లేని భూముల పరిశీలన





నవతెలంగాణ-మద్దూరు

రైతు భరోసా పథకం కోసం సాగుకు అనువుకాని భూములను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, మద్దూరు తహసీల్దార్ రహీంలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో కాలనీలుగా మారిన భూములు ,రియల్ ఎస్టేట్ , మైనింగ్ పరిశ్రమలుగా ఉన్న భూములు రాళ్ల రప్పలు కొండలుగా ఉన్న భూములు సాగుకు అనుకూలం కాదని వారు తెలిపారు. సాగుకు యోగ్యం కాని భూములను అన్ని గ్రామాల్లో ఈనెల 20న వరకు పరిశీలించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ ల వ్యవసాయధికారి రామకృష్ణ , ఆర్ఐ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, అఖిల్, కల్పన, పరిశీలించారు.

జగదేవపూర్ : మండలంలోని ఆలీ రాజ్ పేట్ గ్రామంలో రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూములను, వ్యవసాయ , రెవిన్యూ శాఖ సిబ్బంది చేస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్‌ను మండల తహసీల్దార్ కృష్ణమోహన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావులు సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం భూభారతి లోని పోర్టల్‌లోని సాగుకు యోగ్యమైన భూములకి మాత్రమే ఇవ్వటం జరుగుతుం దన్నారు. గ్రామాల వారీగా సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించి 21 నుండి 24వ తేదీ వరకు జరుగు గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని 6 క్లస్టర్ల లో 6 గ్రూపులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్నారని ఈనెల 20న ఫీల్డ్ వెరిఫికేషన్ ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపాధి హామీ అసిస్టెంట్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి కవిత, రెవిన్యూ సిబ్బంది, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శరీర దృఢత్వానికి క్రీడలు దోహద పడతాయి

నవతెలంగాణ-దౌల్తాబాద్

శరీర దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని యువతకు క్రీడలు ఎంత అవసరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజా స్వామి అన్నారు. గురువారం గాజులపల్లి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశానన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, సల్ల స్వామి, బొల్లి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసాకు వ్యవసాయ భూముల సర్వే

- తహసీల్దార్ వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నరేష్

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



రైతు భరోసాకు మండల అధికారులు వ్యవసాయం యోగ్యం కాని భూములను పరిశీలించారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ సీతారాంపల్లి చింతమడక పుల్లూరు రావురుకుల, బుస్సాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నరేష్‌తో కలిసి వ్యవసాయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కానీ భూముల సర్వే చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఇళ్ల లేదా కాలనీలుగా మారిన అన్నిరకాల భూములు రియల్ ఎస్టేట్ రోడ్లుగా మారిన భూములు పరిశ్రమలకు గోదాములకు మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు రాళ్ల గుట్టలతో సాగుకు అనువుగా లేని భూములపైన వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి నమోదు చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తారణ అధికారాలు గ్రామ ప్రజలు రైతులు తదితరులున్నారు.

అంతిమ యుద్ధానికి మాదిగలంతా సిద్ధం కావాలి

- మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ

నవతెలంగాణ-మర్కుక్



మాదిగల చిరకాల ఆకాంక్ష ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే విషయంలో జాప్యం జరపడం బాధాకరమని, దీంతో మాదిగలు అంతిమ యుద్ధానికి మాదిగలంతా సిద్ధం కావాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఎమ్మార్పీఎస్ పొలిటి బ్యూరో సభ్యుడు మైసరాములు, మర్కుక్ మండల మాదిగ జేఏసీ కన్వీనర్ మొండి బిక్షపతి అన్నారు. గురువారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో నూతన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మర్కుక్ మండల మాదిగ జేఏసీ కో కన్వీనర్ కర్రోళ్ల నర్సింలుతో కలసిజెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల మద్దతు కూడగట్టుకుని 30 ఏండ్ల ప్రస్థానాన్ని 30 రోజుల్లో కార్యాచరణ నిర్మించి, మాదిగలు ఇంటికో డప్పు ఊరుకో బస్సు కట్టుకొని సిద్ధం కావాలని ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం ప్రపంచమంతా ఎదురుచూస్తుందన్నారు. గ్రామ గ్రామాన ప్రతి మాదిగన్న బాధ్యతగా జబ్బకు డప్పుతో బయలెల్లి హైదరాబాద్ నగరాన్ని డప్పుల మోతలతో మోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహనీయుల జయంతోత్సవాల కమిటీ కో-కన్వీనర్ జాలని యాదగిరి కోఆర్డినేటర్ చిన్నికృష్ణ ,ఎమ్మార్పీఎస్ బాధ్యులు ఉబ్బని ఆంజనేయులు, శనిగరి రమేష్, బోమ్మని మహేష్, నాయకులు తదితరులున్నారు.

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

- కాంగ్రెస్ కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మి ఆనంద్, రియాజుద్దిన్

నవతెలంగాణ-సిద్ధిపేట



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్, 20 వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రియాజుద్దిన్‌లు అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభం చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కౌన్సిలర్లు గురువారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేద ప్రజల కోసం రేషన్ కార్డు ప్రక్రియ మొదలు పెట్టినందున ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల పక్షపాతిగా రుణమాఫీ, జాబ్ క్యాలండర్ విడుదల చేసి నిరుద్యోగుల పాలిట వరంగా ఉద్యోగాలను భర్తీ చేస్తు ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు దాసరి నర్సింలు, సాకి శ్రీనివాస్, మల్లేశం, సాకి రఘు, బయ్యారం యాదగిరి, యువత పాల్గొన్నారు.

18న ఎమ్మార్పీఎస్ భారీ ర్యాలీ

నవతెలంగాణ-దుబ్బాక



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 18న దుబ్బాక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'లక్ష డప్పులు-వేల గొంతుల' భారీ ర్యాలీ కార్యక్రమం దుబ్బాకలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నుంచి జగ్జీవన్ రామ్ విగ్రహ చౌరస్తా వరకు నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు స్వామి తెలిపారు. గురువారం దుబ్బాకలో వారు మాట్లాడారు. మండలంలోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు బెల్లె రమేష్, దుబ్బాక బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు సీహెచ్.రాజమల్లు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఇస్తారిగల్ల యాదగిరి,చెక్కపల్లి రాజేందర్,సారంపల్లి దుబ్బయ్య పలువురున్నారు.

ప్రజా, బహుజన కళాకారుడు ప్రభాకర్ మృతి తీరని లోటు

- ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ

నవతెలంగాణ-దౌల్తాబాద్



ప్రజా,బహుజన కళాకారుడు గంగధారి ప్రభాకర్ మృతి తీరని లోటని ప్రముఖ ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రభాకర్ సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సంతాప సభకు విచ్చేసిన అతిథులు ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాష్టార్జీ మాట్లాడుతూ గంగాధరి ప్రభాకర్ తమ వెంట అనేక కళ ప్రదర్శనలు ప్రదర్శించాడని నేను చదువుకొనుబొత అనే నాటికలో నృత్య గానం చేశాడన్నారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ దోపిడి,పీడన,అన్యాయం అసమాతలకు వ్యతిరేకంగా ప్రభాకర్ ప్రజా చైతన్యం కొనసాగించాడన్నారు. ఆ కుటుంబానికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, మన్ కీ బాత్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, మిరుదొడ్డి జర్నలిస్ట్ కె.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లి జాతర టెండర్లు మళ్లీ వాయిదా

- ఈనెల 21 మరోసారి టెండర్లు
- ఈవో విశ్వనాథ శర్మ

నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి పరిధిలోని కూడవెల్లి జాతర టెండర్ల ప్రక్రియ రెండోసారి వాయిదా పడింది. ఈనెల 25 నుంచి వారం రోజులపాటు జరగనున్న మాఘమాస జాతరకు సంబంధించిన ఆదాయ, వ్యయ టెండర్ల ప్రక్రియ వాయిదా పడడం ఇది రెండోసారి. ఈనెల 6న ,16న రెండుసార్లు టెండర్లకు పిలవగా. .కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు ఆసక్తి కనబరచడం లేదు. గురువారం నిర్వహించిన వ్యయ టెండర్లు మాత్రమే నిర్వహించబడ్డాయని, ఈనెల 21న మరోసారి ఆదాయ టెండర్ల ప్రక్రియను నిర్వహించనున్నట్లు రామలింగేశ్వర దేవాలయ ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు.



రామలింగేశ్వరుడి హుండీ లెక్కింపు

గురువారం సిద్ధిపేట డివిజన్ ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణ, ఈవో విశ్వనాథ శర్మ సమక్షంలో కూడవెల్లి రామలింగేశ్వరాలయ హుండీ లెక్కింపు (గతేడాది ఫిబ్రవరి 12 నుంచి ఈ ఏడాది జనవరి 16 వరకు) జరపగా రూ.1,27,174 ఆదాయం సమకూరిందని ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు. ఆలయ సిబ్బంది పలువురు కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులున్నారు.

మహ్మద్ షాదుల్లాను సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ షాదుల్లా వికాస్ భారత్‌లో భాగంగా యంగ్ లీడర్స్ డైలాగ్‌కు ఎంపికయ్యారు. మమ్మద్ షాదుల్లా ఈనెల 10 నుంచి 12 తేదీ వరకు ఢిల్లీలో యూత్ ఫెస్టివల్‌లో పాల్గొని హం పడే- దేశ్ బడే పథకంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు తన ఆలోచన వ్యక్తపరిచిన మమ్మద్ షాదుల్లా ను గురువారం గాజులపల్లి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజా స్వామి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.